# ప్రతి 4 నిమిషాలకో మెట్రో ట్రైన్



## - ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో సర్వీసులు పెంపు

**టి మీడియా, ఏప్రిల్ 22, హైదరాబాద్ బ్యూరో :** ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో నగర వాసుల ప్రయాణాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు మెట్రో రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచాలని మెట్రోరైలు యాజమాన్యం నిర్ణయించింది. ఆర్టీసీ సమ్మె కాలంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎల్?టీఎంఆర్?హెచ్? 56 మెట్రో సర్వీసులు నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు తమ సర్వీసులను పెంచుతున్నట్లుగా ప్రకటించింది. మియాపూర్-ఎల్బీనగర్ మార్గంలో 4 నిమిషాలకో మెట్రో ట్రైన్ నడుపుతున్నట్లు తెలిపింది. నాగోల్-రాయదుర్గం మార్గంలో 3 నిమిషాల 40 సెకన్లకో మెట్రో ట్రైన్ నడుపుతున్నట్లు మెట్రో అధికారులు ప్రకటించారు.

### సాధారణ రోజుల్లో ప్రస్తుత సమ్మె సమయంలో

మియాపూర్ - ఎల్బీ నగర్ కారిడార్ : సాధారణంగా పీక్ అవర్స్‌లో 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు, నాన్-పీక్‌లో 4 నిమిషాల 50 సెకన్లకు ఒక రైలు. ఇప్పుడు రోజంతా 4 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలు.

### నాగోల్ - రాయదుర్గ్ కారిడార్:

సాధారణంగా నాన్-పీక్‌లో 5 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలు. ఇప్పుడు రోజంతా 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు. సాధారణంగా వారపు రోజుల్లో ఉదయం 8 నుండి 10:30 వరకు, సాయంత్రం 5 నుండి 8 వరకు మాత్రమే 56 రైళ్లు నడిపేవారు. నాన్-పీక్ అవర్స్‌లో 44 రైళ్లకు తగ్గించేవారు. సమ్మె కారణంగా ఇప్పుడు ఆ తగ్గింపు ఉండదు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాత్రి 11 గంటల తర్వాత కూడా మెట్రో సర్వీసులు పొడిగించే అవకాశాన్ని ఎల్‌టీఎంఆర్‌హెచ్‌ఎల్ పరిశీలిస్తోందని స్పష్టం చేసిన హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ తెలిపారు.నగరంలో ప్రారంభమైన అద్దె బస్సుల రాకపోకలు : ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం, ఆర్టీసీ దృష్టిసారించాయి. ఈ మేరకు నగరంలో పలు అద్దె బస్సు సర్వీసులను నడిపిస్తోంది. వీటిని నిర్వహించేది ప్రైవేటు డ్రైవర్లే అయినందువల్ల అనుమతి ఇచ్చారు. అయితే కండక్టర్? లేకుండానే ఈ రెంట్? బస్సులు నడిపిస్తున్నాయి.సమ్మెతో అవస్థలు పడుతున్న ప్రయాణికులు : సమ్మె కారణంగా బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. కొంతమంది ర్యాపిడో, ఊబర్? లాంటి ప్రైవేటు సర్వీసుల ద్వారా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్?లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదనుగా ఆటో డ్రైవర్లు రేట్లు పెంచడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణికులకు సేవలందించాలని కోరుతున్నారు.అధికశాతం మందికి ప్రజా రవాణే ఆధారం : భాగ్యనగరంలో ఎంఎంటీఎస్ సర్వీసులతో నిత్యం 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు ప్రజా రవాణా వ్యవస్థపై(ప్రభుత్వ)పై ఆధారపడి ఉండగా ఆర్టీసీలో 26 లక్షలు, ఎంఎంటీఎస్ 60 వేలు, మెట్రో 4.5 లక్షలు, లోకల్, ప్యాసింజర్ రైళ్లలో మిగిలినవారు నిత్యం ప్రయాణాలు సాగిస్తున్నారు. షేర్ ఆటో, క్యాబ్‌ల్లో ప్రయాణించేవారు మళ్లీ దీనికి అదనం. సమ్మె వల్ల బస్సులు పరిమితంగా నడుపుతుండటం వల్ల మిగిలిన విభాగాల్లో సర్వీసులను మరింత పెంచాల్సిన అవసరం అనివార్యంగా ఏర్పడింది. ఎంఎంటీఎస్ సర్వీసులు మరిన్ని పెంచినట్లయితే సబ్? అర్బన్ ప్రయాణాలు కొంత వరకు సాఫీగా సాగే అవకాశాలు ఉన్నాయి. మేడ్చల్, ఫలక్‌నుమా, చర్లపల్లి, నాంపల్లి, మల్కాజిగిరి, లింగంపల్లి మార్గాల్లో సర్వీసుల సంఖ్య పెంచితే అధికశాతం మంది ప్రజలు వినియోగించుకోవడానికి వీలు ఉంటుంది.

# గ్రంథాలయ షాపుల అక్రమాలపై విచారణ జరిపించాలి

## తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఖాదర్ పాష

**టీ మీడియా, ఏప్రిల్ 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని శంకర్ గంజ్ లో ఉన్న లైబ్రరీకి చెందిన షాపుల టెండర్ల విషయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను విచారించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ భాషా కోరారు.శంకర్ గంజ్ (వనపర్తి పట్టణం) లైబ్రరీ కాంప్లెక్స్ ?ఇక్కడి రెండు షాపుల అద్దె కాలపరిమితి డిసెంబర్ 2025తో ముగిసింది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి 5 ఏళ్లకు ఒకసారి టెండర్లు పిలవాలి, కానీ గత 25 ఏళ్లుగా టెండర్లు పిలవకుండా పాత వారికే అతి తక్కువ అద్దెకు కొనసాగిస్తున్నారు.?ఇందులో లైబ్రరీ అధికారులు (వెంకటయ్య, తేజలు) షాపు అద్దెదారులతో కుమ్మక్కై లైబ్రరీ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణ ఉన్నాయి. కొత్తకోట లైబ్రరీ కాంప్లెక్స్ ?ఇక్కడ 3 షాపులు ఉన్నాయి. వీటి టెండర్ గడువు 2 ఏళ్ల క్రితమే ముగిసింది.?గడువు ముగిసినా కొత్త టెండర్లు పిలవకుండా, వస్తున్న అద్దెను లైబ్రరీ ఖాతాలో జమ చేయకుండా అధికారులు వ్యక్తిగతంగా వాడుకుంటున్నారు.ఈ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.?వెంటనే బహిరంగ టెండర్లు పిలిచి, లైబ్రరీలకు రావలసిన ఆదాయాన్ని కాపాడాలి.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా గ్రంథాలయం పైన ఖండించాం కానీ ఆ ప్రభుత్వంలో స్పందన లేనందున ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం ఉన్నందున గ్రంథాలయానికి వచ్చే ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని అవినీతిని అరికట్టాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఖాదర్ పాష అధికారులను కోరారు. తక్షణమే గ్రంథాలయం అవినీతిపరులు పైన విచారణ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.





## పదవి విరమణ లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా , ఏప్రిల్22, పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో పాల్గొన్న పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల సేవలు వెలకట్టలేనివని గ్రామ పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయుడు స్వామినాథ్ ఆత్మీయ సన్మాన కార్యక్రమశీ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వామినాథ్ తన సుదీర్ఘ సర్వీసులో ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు వృత్తి పట్ల నిబద్ధత విద్యార్థుల పట్ల మమకారం ఉన్న ఇలాంటి ప్రధానోపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు పదవీ విరమణ అనేది కేవలం విధి నిర్వహణ నుంచేనని వారి అనుభవం సమాజానికి ఎల్లప్పుడూ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు అనంతరం మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్ దాసరి జమ్ములమ్మ తోటి ఉపాధ్యాయులు కలిసి స్వామినాథ్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దోస్తు ఉచిత స్వచ్ఛంద సహాయ కేంద్రం ఏర్పాటు

### విద్యార్థినిలు ప్రైవేట్ నెట్ సెంటర్లో చుట్టూ తిరిగి డబ్బులు వృధా చేసుకోవద్దు

### -కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి ఈశ్వరయ్య

టీ మీడియా, ఏప్రిల్ 22, వనపర్తి బ్యూరో : దోస్త్ 2026-27 అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ఈశ్వరయ్య ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ఈ కళాశాల విద్యార్థినులు అజీమ్ ప్రేమ్‌జీ సంస్థ నుండి సుమారు రూ. 3 లక్షల స్కాలర్‌షిప్‌ను పొందగా, సోహమ్ అకాడమీ నుండి కూడా రూ. 80,000 ఆర్థిక సహాయం పొందినట్లు వెల్లడించారు.రాబోయే విద్యా సంవత్సరంలో ఈ విధమైన స్కాలర్‌షిప్ అవకాశాలు మరింత పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందువల్ల, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు తమ ఉన్నత విద్య కోసం వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.






## బస్టాండ్‌లో ఉద్రిక్తత..

### బస్సు గాలి తీసేసిన ఆర్టీసీ కార్మికులు

**టి మీడియా, ఏప్రిల్ 22, కామారెడ్డి :** తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె కొనసాగుతోంది. కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్వద్ద ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల బందోబస్తు మధ్య అద్దె బస్సు నడిపేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. బస్సును అడ్డుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులు గాలి తీసేశారు. ప్రైవేట్ డ్రైవర్ సాయి రెడ్డిపై ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బస్టాండ్ లో ఉద్రిక్తత నెలకొంది. ఆర్టీసీ సమ్మె వల్ల బస్సులు బాన్సువాడ డిపోలోఆగిపోయాయి. బస్సులు బంద్ కావడంతో పరీక్షలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఆర్టీసీ సమ్మెతో ప్రైవేట్ వాహన దారులు ప్రయాణికుల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.



## విద్యాసంస్థల్లో ప్రతిబోత్సవం..

**టి మీడియా, ఏప్రిల్ 22, బెల్లంపల్లి:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమశీలో భాగంగా కేజీబీవీ కాసిపేట్‌లో 2 వ రోజు నిర్వహించిన విద్యార్థి ప్రతిభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ పాఠశాలను పరిశీలించారు. ప్రతిభొత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు కమిషనర్ సంపత్ ప్రైజ్ లు అందించారు కార్యక్రమంలో విద్యార్థులు టీచర్లు పాల్గొన్నారు.




# సూపర్ ఫాస్ట్ రైళ్లు ఆపాలి

## - డీఆర్‌ఎంకు మున్సిపల్ చైర్‌పర్సన్ వినతి

**టి మీడియా, ఏప్రిల్ 22, బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్ డీ ఆర్ ఎం గోపాల కృష్ణన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయననూ బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లోప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లను నిలిపివేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి డీఆర్‌ఎం గోపాలకృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక రైల్లో బెల్లంపల్లికి వచ్చిన సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్‌ను కలిసి పలు సమస్యల్ని తీర్చాలని కోరారు.దక్షిణ మధ్య రైల్వేకు ఏటా కోట్ల రూపాయల ఆదాయం అందిస్తున్న బెల్లంపల్లి స్టేషన్‌లో జీటీ, కేరళ, నవజీవన్, హజ్రత్ నిజాముద్దీన్, ఓకాపురి, వందే భారత్ వంటి కీలక రైళ్లను నిలపాలని ఆమె కోరారు. అలాగే స్టేషన్‌లో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని పూర్తి స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, ఆర్పీఎఫ్ ఔట్‌పోస్ట్‌ను సర్కిల్ కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేసి సిబ్బందిని నియమించాలని విన్నవించారు. వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎస్కలేటర్లు, లిఫ్ట్‌లు ఏర్పాటు చేయాలని, ప్రయాణికుల కోసం ఏటీఎం సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుడా 10వ వార్డు రైల్వే కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. అందుకు గాను మురుగు కాలువ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విన్నవించిన సమస్యలపై డీఆర్‌ఎం సానుకూలంగా స్పంచారు. జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీ ఆర్ ఎం ను కలిసిన వారిలో కౌన్సిలర్లు డీకొండ పద్మ, కాంపల్లి రాజం, కాంగ్రెస్ నాయకులు దావా రమేష్, కంకటి శ్రీనివాస్, డీకొండ రాజలింగు, నెల్లి రమేష్, పోచంపల్లి హరీష్, నీలి కృష్ణ, ఈశ్వర్ ఉన్నారు.



## పసిపిల్లలను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్న

# ముఠా అరెస్టు

- **10 నెలల బాలుడిని కిడ్నాప్ చేసిన కేసులో మరో ముగ్గురు**

**టి మీడియా, ఏప్రిల్ 22, విజయవాడ :** కృష్ణాజిల్లా, మచిలీపట్నం ఉమ్మడి కృష్ణాలో పసి పిల్లలను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్న ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల విజయవాడలో 10 నెలల బాలుడిని కిడ్నాప్ చేసి మచిలీపట్నంలో విక్రయించిన కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురు మహిళలను అరెస్ట్ చేశారు. వీరి విచారణలో పది నెలల బాలుడు కిడ్నాప్, విక్రయానికి ముందే ఈ ముగ్గురు మహిళలు ఏడాది వయస్సు ఉన్న మరో బాలుడిని కిడ్నాప్ చేసి కర్ణాటకకు చెందిన దంపతులకు విక్రయించారని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.తాము మోసపోయామన్న విషయం తెలుసుకున్న కర్ణాటక దంపతులు బాలుడిని తీసుకువచ్చి అప్పగించారన్నారు. అయితే ఆ బాలుడి తల్లి వివరాలను తెలియాల్సి ఉందని, సీసీ ఫుటేజ్ ఆధారంగా తల్లి ఆచూకీ గుర్తించే ప్రయత్నం చేస్తున్నట్టు వివరించారు. అరెస్ట్ అయిన ముగ్గురు మహిళలు విజయవాడ రాజేశ్వరరావుపేట, అయ్యప్పనగర్?కు చెందిన వాళ్లని అన్నారు. ఈ కేసును మరింత లోతుగా విచారించి కిడ్నాప్, విక్రయాల వెనుక ఉన్న ప్రధాన నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ విద్యాసాగర్ తెలిపారు.ఈ ముఠా పెద్దసంఖ్యలోనే పిల్లలను ఎత్తుకెళ్లారనీ కొందరు కన్నవారికి డబ్బు ఆశ చూపి తీసుకెళ్లి పలు ప్రాంతాల్లో విక్రయించినట్లు అనుమానిస్తున్నారు. ఎక్కడెక్కడ ఎందరిని విక్రయించారు. జిల్లాలో కనిపించకుండా పోయిన పిల్లలను వీరే తీసుకెళ్లి ఉంటారనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. మరికొందరు పిల్లలు, కిడ్నాప్ ముఠాలోని మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.








## ఏం చేసినా అడిగే వారెవ్వరు

### లెట్రిన్ సింక్ పక్కనే చలివేంద్రం కుండలు

**టి మీడియా, ఏప్రిల్ 22,వేములపల్లి:** మేం అధికార పార్టీ నాయకులశీ, ప్రజా ప్రతినిధులం మేం ఏమి చేసినా కరెక్టే మమ్మల్ని అడిగే వారే లేరు అన్న చందనంలో అధికార పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు నడుస్తున్నారని మండలంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి నిదర్శనమే ఈరోజు ప్రారంభించే చలివేంద్ర కుండలను గత మూడు రోజుల క్రితం తీసుకువచ్చి వాటిలో బాత్రూంలో నీళ్లు నింపి లెట్రిన్ సింకు పక్కనే పెట్టి రెండు రోజులు బాత్రూంలోనే ఉంచడమేమిటి అని ఆరోపిస్తున్న ప్రజలు. ఇలా లెట్రిన్ సింకుల పక్కన కుండలు పెట్టి వాటిని చలివేంద్రం కేంద్రంలో ప్రజలకు మంచినీళ్లు అందించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



## అక్షరాలు నేర్పిన ఉపాధ్యాయునికి అశ్రునయనాల వీడ్కోలు

**టి మీడియా,ఏప్రిల్22,ఎండపల్లి :** గురువులను దైవంతో సమానంగా చూసే మన సంస్కృతికి అద్దం పట్టే ఘటన ఇది.ఎండపల్లి మండలం గొడిసెలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం విద్యాబోధన చేసి నేడు పదవీ విరమణ చేస్తున్న ఉపాధ్యాయులు మాగు హరినాథ్ శర్మ కు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. పాఠశాలప్రధానోపాధ్యాయురాలు జయ, వీడ్కోలు విషయాన్నీ గ్రామ సర్పంచ్ అమృత రాజేష్ దృష్టికి తీసుకెళ్లగా,ఆమె వెంటనే స్పందించి కార్యక్రమ నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీ తరపున స్వీకరించారు.పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వీడ్కోలు మహోత్సవం అందరి ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దే గురువులను గౌరవించుకోవడం మన బాధ్యత అని గురువులకు మనం ఇచ్చే గౌరవమే గ్రామానికి అసలైన గుర్తింపు, గర్వకారణం అని.హరినాథ్ శర్మ సేవలను కొనియాడుతూ,వారి శేష జీవితం ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి హఫీజ్, ఉప సర్పంచ్ గోపు భాగ్య కేశవ్,విద్యా కమిటీ చైర్మన్ ఓరగంటి లత పాల్గొన్నారు.

## సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**టీ మీడియా, ఏప్రిల్ 22, రామకృష్ణాపూర్:** సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సరిగమల తిరుపతి,అధ్యక్షుడు కడగొండ సాయికుమార్ ఆధ్వర్యంలో సిరి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్ పుట్టినరోజు సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ లో బుధవారం మెగా రక్త దాన శిబిరంలో సుమారు 50 మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవతా భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సభ్యులందరూ ఏకస్వరంగా డాక్టర్ రాజా రమేష్ కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ తల సేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రాణాధారం నిలిచే ఈ కార్యక్రమం విశేష స్పందన పొందిందని అన్నారు.ఒక్క రక్తదానం-ఒక ప్రాణాన్ని కాపాడుతుంది అనే సందేశాన్ని ఈ శిబిరం మరోసారి స్పష్టంగా చాటింది.సమాజంలోని ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఆర్ వైస్ ప్రెసిడెంట్ ఆకినపెల్లి సురేష్,సిరి ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ కనకం అరవింద్,వినయ్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బ్లడ్ ఆర్గనైజర్ సభ్యులు రహీం తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు మహిళలకు సమున్నత స్థానం

## -పార్లమెంట్ సభ్యులు మల్లు రవి



**టీ మీడియా, ఏప్రిల్ 22, వనపర్తి బ్యూరో '** పెద్దమందడి మండల కేంద్రం, వెల్టూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.ప్రజా ప్రభుత్వం రైతులకు, మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తోందని, సన్నారకం వరి ధాన్యానికి బోనస్ కల్పించి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు, మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తోందని, సన్నారకం వరి ధాన్యానికి బోనస్ కల్పించి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. వరి ధాన్యం అమ్మకానికి వచ్చిన రైతులకు తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. రైతులకు వారం రోజుల్లో నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన పలువురు లబ్ధిదారులకు ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందజేశారు. ఇల్లు లేని నిరుపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, మాజీ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధారం గ్రామంలో నూతన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభించిన ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి.వనపర్తి, నాగర్ కర్నూలు జిల్లాల్లో లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు ప్రశంసనీయం అని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ప్రశంసించారు. బుధవారం గోపాల్పేట మండల పరిధిలోని గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ను ఎంపీ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వీరితోపాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం రవీంద్రబాబు, మాజీ ఆర్ఎం సత్యనారాయణ, నూతన ఆర్ఎం వెంకటేశ్వర్లు ఉన్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ బుద్ధారం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద రూ. 13.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సైన్స్ ల్యాబ్ ను ఎంపీ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా గోపాల్పేట మండల కేంద్రంలో రూ. 4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. అంతకు ముందు బుద్ధారం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ మల్లురవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, స్థానికులు అచ్యుత రామారావు, బుద్ధారం సర్పంచ్ శేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ వ్యాప్తంగా...

# ఆర్టీసీ కార్మికుల సమ్మె



అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. సమ్మెకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్మిక వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం పంతాలు పట్టింపులకు సామాన్యులు బలయ్యే ప్రమాదముందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే కుట్రలో భాగంగానే ప్రభుత్వంలో విలీనం చేయడం లేదని ఆరోపించారు.సమ్మె నేపథ్యంలో హైదరాబాద్లో మెట్రో సర్వీసులను పెంచారు. సమ్మె కాలంలో 56 అదనపు మెట్రో రైళ్లు నడుపుతోంది. మియాపూర్–ఎల్బీనగర్ మార్గంలో 4 నిమిషాల 20 సెకన్లకో మెట్రో ట్రైన్, నాగోల్–రాయదుర్గం మార్గంలో 3 నిమిషాల 40 సెకన్లకో మెట్రో ట్రైన్ తిరుగుతున్నాయని సంస్థ ప్రకటించింది.స్సుల వద్ద పోలీసుల బందోబస్తు : ఉమ్మడి వరంగల్ జిల్లాలో 600 డిపోలకే పరిమితమయ్యాయి. బస్సులు ఖమ్మం జిల్లాలో డిపోలకే పరిమితమైన 608 బస్సులు ఎక్కడికక్కడా నిలిచిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగడంతో బస్టాండ్లలో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. దీంతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆర్టీసీ బస్సుల వద్ద పోలీసుల బందోబస్తు నిర్వహిస్తున్నారు.

### పలు ప్రాంతాల్లో డిపోలకే పరిమితం

గోదావరిఖని, హుస్నాబాద్?, మహబూబ్నగర్, నిజామాబాద్ వంటి పలు జిల్లాల్లో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమ్మె చురుకుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో వేల సంఖ్యలో బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. మహబూబ్నగర్లో ప్రయాణికుల కోసం అధికారులు 16 విద్యుత్ బస్సులను ఏర్పాటు చేశారు.ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్లోని చర్లపల్లి చర్లపల్లి రైల్వేస్టేషన్లో ప్రయాణికులకు ఇక్కట్లు తప్పట్లేవు. సమ్మె ప్రభావంతో ఆటో డ్రైవర్లు ప్రయాణ ధరలు పెంచడంపై ప్రయాణికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాపిడో, ఓలా, ఉబర్ వంటి ఆన్?లైన్? ప్లాట్?ఫాంలను ఆశ్రయిస్తున్నారు.

# ఆర్టీసీ సమ్మె లో దృశ్యాలు



నాగర్కర్నూలులో



నాగర్కర్నూలులో



డిపోల ఎదుట బైఠాయించి ఆందోళన



ఆదిలాబాద్లో డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు



గద్వాల బస్టాండ్



మహబూబ్నగర్ లో...



నార్కట్పల్లిలో



కరీంనగర్-2 బస్ డిపో



వికారాబాద్ లో ఆందోళన...



సిరిసిల్లలో...



కరీంనగర్-2 బస్ డిపో



నిజామాబాద్ లో...